సాక్షి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం । 2 । ఏప్రిల్ । 2023



54.438 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో శనివారం సాయంత్రానికి 54.438 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం జలాశయంలో 97.103 మీటర్ల మట్టం నమోదైంది.




బంగారం ధరలు

24 క్యారెట్లు(10 గ్రాములు)	- రూ.61,360
22 క్యారెట్లు ఆర్నమెంట్(1గ్రా)	- రూ.5,481
3 శాతం జీఎస్టీతో	- రూ.5,645
సవర(8 గ్రా)	- రూ.45,160

వాతావరణం

గరిష్టం/కనిష్టం 36.3 /27.0

గాలిలో 71 శాతం తేమ ఉంది. ఆదివారం జిల్లాలో అక్కడక్కడా వర్షాలు కురిసే సూచన ఉంది. ఒకటి రెండు చోట్ల పిడుగులు పడే అవకాశం ఉంది.



న్యూస్‌రీల్

పథకాలు ప్రజలకు చేరువ కావాలి



మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

కావలి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో అన్నిశాఖల అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ చక్రధర్‌బాబు సూచించారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన సమావేశ మందిరాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. జగనన్న మెగా లేఅవుట్‌లో 3 వేల మందికి ఒకేసారి గృహప్రవేశాలు జరిగేలా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ శీనానాయక్, డీఎస్పీ ఎం.వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, తహసీల్దార్ మాధవరెడ్డి, ఎంపీడీఓ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



విజేతలకు బహుమతులు అందజేసిన వీసీ సుందరవల్లి

వెంకటాచలం: క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెంపొందుతాయని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ జీఎం సుందరవల్లి తెలిపారు. మండలంలోని కాకుటూరు వద్దనున్న వీఎస్‌యూలో శనివారం మహిళలకు అంతర్ కళాశాలల క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను వీసీ ప్రారంభించారు. ఈ పోటీల్లో విజేతలకు వీసీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ రామచంద్రారెడ్డి, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ సునీత, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవీంద్రమ్మ, పీడీ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీసీపల్లిలో 725 పొగాకు బేళ్ల విక్రయం



మర్రిపాడు: మండలంలోని డీసీపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రంలో శనివారం 725 పొగాకు బేళ్లను విక్రయించినట్లు వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వేలానికి 750 బేళ్లు రాగా వాటిలో 725 బేళ్లను విక్రయించామన్నారు. మిగిలిన 25 బేళ్లలో 6 నోసేల్, 12 నోబిడ్, 7 సీఆర్‌గా గుర్తించామని తెలిపారు. వేలంలో 99,757 కిలోల పొగాకును విక్రయించగా రూ.1,94,22,655 వ్యాపారం జరిగింది. గరిష్ట ధర కిలో రూ.200 పలుకగా కనిష్ట ధర రూ.183 లభించింది. మొత్తమ్మీద సగటు ధర కిలో రూ.194.70గా నమోదైంది.

స్కానింగ్ దందా



జిల్లాలో స్కానింగ్ సెంటర్ల దోపిడీకి అడ్డూ అదుపూ లేకుండాపోయింది. జలుబు, దగ్గు తదితర చిన్న సమస్యలతో ఆస్పత్రికి వెళ్లినా స్కానింగ్‌లకు వెళ్లాలంటూ కొందరు డాక్టర్లు రోగులను ఒత్తిడి చేస్తున్నారు. స్కానింగ్ సెంటర్లలో వేలాది రూపాయలు వసూలు చేసి స్కాన్ తీసి పంపగా చివరికి రిపోర్టులో ఏమీ లేదని, ఈ మందులు వేసుకుంటే సరిపోతుందంటూ ఏవో మామూలు మందుబిళ్లలు రాసి పంపుతున్నారు. ఈ దందా కేవలం స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు డాక్టర్లకు ఇచ్చే కమీషన్ కోసమేనని తెలుస్తోంది.

కమీషన్ల కోసం కొందరు వైద్యుల కక్కుర్తి

- స్కానింగ్ సెంటర్ల యజమానులతో కుమ్మక్కు
- చిన్న అనారోగ్యంతో ఆస్పత్రికి వెళ్లినా స్కానింగ్‌కు సిఫార్సు
- ప్రతి రోజూ వందల్లో స్కాన్‌కు పంపుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ డాక్టర్లు
- నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులతో కొత్త రకాల వైరస్‌లు వెంటాడుతున్న నేపథ్యంలో ప్రజలను దగ్గు, జ్వరం, జలుబు తదితర సమస్యలు రోజుల తరబడి వేధిస్తున్నాయి. చిన్న అనారోగ్యంతో ఆస్పత్రికి వెళ్లినా కొందరు వైద్యులు స్కానింగ్ తీయించుకురమ్మని స్కానింగ్ సెంటర్లకు పంపుతున్నారు. సాధారణ వ్యాధులకు కూడా వ్యాధి తీవ్రతను గుర్తించాలని సాకు చూపి స్కానింగ్ సెంటర్లకు సిఫార్సు చేస్తున్నారు. డాక్టర్లు చెప్పే మాటలకు ఆందోళన చెందుతున్న బాధితులు అప్పోసప్పో చేసి స్కానింగ్ తీసుకుని వస్తున్నారు.

పేదలకు భారం

రోజువారీ కూలి పనులు చేసుకుని బతికే పేదలకు వచ్చే చిన్నపాటి సీజనల్ వ్యాధులను సైతం వైద్యులు క్యాష్ చేసుకుంటున్నారు. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులతో దగ్గుతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. దీనికితోడు మరో కరోనా వేరియంట్ వస్తుందన్న సంకేతాలు ఉన్నాయి. దీంతో ప్రజలు జలుబు చేసినా, దగ్గు వచ్చినా వెంటనే ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ముఖ్యంగా పేద వర్గాలు ప్రభుత్వాస్పత్రికి వెళ్లినా, ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లినా వైద్యులు మాత్రం స్కానింగ్‌ల పేరుతో ఆయా సెంటర్ల నిర్వాహకులతో కలిసి రోగులను దోపిడీ చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు.

ఒప్పందం మేరకే సిఫార్సులు

జిల్లావ్యాప్తంగా అధికారికంగా 183 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయి. అందులో 18 ప్రభుత్వ, 165 ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు ఉన్నట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. అనధికారికంగా మరో 100కు పైగా స్కానింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే జిల్లాలో 24 గంటలు పనిచేసే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 75 ఉన్నాయి. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 37, సామాజిక ఆరోగ్య కేంద్రాలు 14, ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాలు 2, ఒక జిల్లా ఆస్పత్రి, ఒక ప్రభుత్వ వైద్య కళాశాల ఉన్నాయి. ప్రభుత్వాస్పత్రుల్లో పనిచేసే చాలామంది వైద్యులు సాయంత్రం వేళ సొంత క్లినిక్‌లు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. నెల్లూరులోని పొగతోట సెంటర్‌లోకి వెళ్లి అక్కడి వైద్యశాలలను పరిశీలిస్తే నెల్లూరు ప్రభుత్వాస్పత్రిలో పనిచేసే వైద్యులు చాలాచోట్ల కనిపిస్తారు. ఆయా డాక్టర్లు స్కానింగ్ సెంటర్ల యాజమాన్యాలతో కుమ్మక్కై స్కానింగ్ దందా సాగిస్తున్నారు. ముందుగా ఒప్పందం కుదుర్చుకున్న సెంటర్లకే వైద్యులు రోగులను సిఫార్సు చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే పేదలను సైతం వైద్యులు వదలడం లేదు. తాము సూచించిన స్కానింగ్ సెంటర్‌లో స్కానింగ్ బాగా చేస్తారని, అక్కడికే వెళ్లి స్కాన్ తీసుకురావాలని ఒత్తిడి చేస్తున్నారు. చివరిగా స్కానింగ్ రిపోర్టును పరిశీలించి తనకు ఏ వ్యాధీ లేదని ఏవో కొన్ని మందులు రాసి పంపేస్తున్నారు.

కావలికి చెందిన 35 ఏళ్ల ఓ మహిళకు దగ్గు, జలుబు రావడంతో చికిత్స నిమిత్తం అక్కడి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు సీటీ స్కాన్ తీయించాలని సూచించారు. వారు చెప్పిన స్కానింగ్ సెంటర్‌కు వెళ్లగా దాదాపు రూ.3 వేలు తీసుకుని స్కానింగ్ చేశారు. వారి రిపోర్టును పరిశీలించి తనకు ఏ సమస్య లేదని చెప్పి, డాక్టర్ కేవలం మందులు రాసిచ్చి పంపేశారు.

ఆత్మకూరుకు చెందిన 42 ఏళ్ల ఓ వ్యక్తి బైక్ స్టాండ్ వేయకుండా దిగడంతో అతని కాలిపై బైకు వాలిపోయింది. కాలు వాయడంతో ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాడు. ఎక్స్‌రే తీసి పరీక్షించిన వైద్యులు ఇందులో ఏమీ కన్పించడం లేదని, వెంటనే నెల్లూరులోని ఓ ప్రముఖ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు వెళ్లి ఎమ్మారై స్కాన్ తీసుకురమ్మని చెప్పి, ఆ స్కానింగ్ సెంటర్ స్లిప్ ఇచ్చి పంపారు. వైద్యులు చెప్పిన స్కానింగ్ సెంటర్‌కు వెళ్లగా దాదాపు రూ.4 వేలు తీసుకొని స్కాన్ తీసి ఎలాంటి రశీదు ఇవ్వకుండానే రిపోర్టు ఇచ్చారు. తీరా ఆ రిపోర్టును పరిశీలించిన వైద్యులు కాలికి ఎలాంటి ప్రమాదం లేదని చెప్పి మందులు రాసి పంపారు.

50 శాతం కమీషన్

ప్రతి స్కానింగ్‌లో దాదాపు 50 శాతం వైద్యులకు కమీషన్ రూపంలో స్కానింగ్ సెంటర్ల యజమానులు ఇచ్చుకోవాలి. ప్రభుత్వాస్పత్రుల్లో ఓపీ పేషెంట్లు 200 మంది ఉంటే అందులో దాదాపు 15శాతం మందికి స్కానింగ్ రాస్తున్నారు. అలాగే ప్రభుత్వ వైద్యులే మళ్లీ సొంత క్లినిక్‌లో కూడా అదే స్కానింగ్ సెంటర్‌కు స్కాన్ కోసం రోగులను పంపుతున్నారు. సగటున ఒక్కో వైద్యుడు రోజుకు 10 నుంచి 15 స్కానింగ్‌లు రాస్తే అందులో ఒక్కో స్కానింగ్‌కు రూ.1,500 చొప్పున 10 స్కాన్‌లకు రూ.15 వేలు, 15 స్కాన్‌లు రాస్తే రూ.22,500 వంతున కమీషన్ల రూపంలో వైద్యుడికి సాయంత్రానికిఅందుతున్నట్లు తెలుస్తోంది.

నెలవారీ మామూళ్లు

స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు రోగుల పట్ల దయాదాక్షిణ్యం చూపడం లేదు. వారు చెప్పిన రేటుకే స్కాన్ తీయించుకోవాలి. లేదంటే స్కాన్ తీయమంటూ బెదిరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీటీ స్కానింగ్‌కు నిర్ణయించిన ధర మాత్రమే తీసుకోవాలి. కానీ ఎక్కడా నిబంధనలు అమలు కావడం లేదు. అదనంగా వసూళ్లు చేస్తున్నారు. ఇంత దందా జరుగుతున్నా వైద్యశాఖ ఉన్నతాధికారులు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసిన దాఖలాలు ఉండవు. ఎందుకంటే ఉన్నతాధికారులకు సైతం నెలవారీ మామూళ్లు సమర్పించుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం



స్కానింగ్ సెంటర్లలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే స్కానింగ్ చేయాలి. ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు అనవసరంగా స్కానింగ్ రాయడం తప్పు. స్కానింగ్ అత్యవసరమైతేనే రాయాలి. అనుమతులు లేని స్కానింగ్ సెంటర్లపై దాడులు చేసి సీజ్ చేస్తాం.

– పెంచలయ్య, డీఎంహెచ్‌ఓ, నెల్లూరు

భారత రాజ్యాంగం పెద్ద న్యాయశాస్త్ర గ్రంథం



సదస్సులో మాట్లాడుతున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవీ శేషసాయి

- ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవీ శేషసాయి

నెల్లూరు(లీగల్): భారత రాజ్యాంగాన్ని పెద్ద న్యాయశాస్త్ర గ్రంథంగా పరిగణించవచ్చని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేషసాయి అన్నారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ 9వ జిల్లా స్థాయి సదస్సు స్థానిక టౌన్‌హాల్‌లో శనివారం నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి జస్టిస్ శేషసాయి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆధ్వర్యంలో రూపొందించిన భారత రాజ్యాంగం భగవద్గీత, ఖురాన్, బైబిల్ అంత పవిత్రమైనదని పేర్కొన్నారు. రైతులు, శ్రామికుల హక్కుల కోసం పోరాడిన జస్టిస్ కృష్ణఅయ్యర్‌ను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి హైకోర్టు న్యాయవాది దివంగత పద్మనాభరెడ్డి ఐఏఎల్‌ను స్థాపించడంలో ప్రముఖ పాత్ర పోషించారని, ఆయన నైతిక విలువలు, హక్కుల కోసం పోరాడిన మహోన్నతులని అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ఉచిత న్యాయసహాయం పొందటానికి కావాల్సిన అర్హతలు, రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వం ప్రజలకు చేయాల్సిన సేవలు, అందుకు విరుద్ధంగా జరిగితే ప్రజలు తీసుకోవాల్సిన న్యాయపరమైన చర్యలను సమగ్రంగా సమావేశంలో వివరించారు. మరో ముఖ్యఅతిథి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు న్యాయవాది దివంగత పద్మనాభరెడ్డి మానవ హక్కుల కోసం, స్వేచ్ఛాస్వాతంత్ర్యాల కోసం పోరాడారని కొనియాడారు. నేటితరం న్యాయవాదులు దివంగత న్యాయవాది పద్మనాభరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సివిల్ కేసులకు సంబంధించి కోర్టు విచారణ పరిధి, కాలపరిధి, ముస్లిం చట్టాలు(వక్ఫ్), ఎలక్ట్రిసిటీ చట్టాలు, సొసైటీ రిజిస్ట్రేషన్లు, కుల సర్టిఫికెట్ల జారీపై విచారణ పరిధి తదితర అంశాలపై వివరించి న్యాయవాదులు అడిగిన న్యాయపరమైన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. విశిష్ట అతిథి, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సాంకేతికంగా వస్తున్న మార్పుల ఫలితంగా క్రిమినల్ కేసుల విచారణ అంశాలపై ఆయన వివరించారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు, ఐఏఎల్ కేంద్ర, రాష్ట్ర నాయకులు చలసాని అజయ్‌కుమార్, ముప్పాళ్ల సుబ్బారావు, వేనాటి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ లోక్‌అదాలత్‌లో రాజీపడుతున్న క్రిమినల్ కేసుల్లో ఉభయ పార్టీల తరపున పోలీసులే కీలకంగా వ్యవహరించి కేసులు రాజీ చేస్తున్నారని, కేసులోని సంబంధిత న్యాయవాదికి ఈ విషయంపై సమాచారం కూడా అందడం లేదని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తులు శేషసాయి, మానవేంద్రనాథ్‌రాయ్, ప్రవీణ్‌కుమార్‌లను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.యామిని, ఐఏఎల్ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి అబ్బయరెడ్డి, బ్రహ్మం పాల్గొన్నారు. కార్యక్రమాన్ని బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్.రోజారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరెడ్డి తదితర న్యాయవాదులు పర్యవేక్షించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



సదస్సుకు హాజరైన న్యాయమూర్తులు, న్యాయవాదులు

నేడు రెడ్‌క్రాస్ ఎన్నికలు

- 15 మంది సభ్యుల ఎన్నికకు 34 మంది పోటీ
- సేవా ప్యానెల్ తరఫున 15 మంది పోటీ
- మిగతా వారు స్వతంత్రులు

నెల్లూరు(అర్బన్): ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా కమిటీ ఎన్నికలు ఆదివారం స్థానిక మద్రాస్ బస్టాండ్ సమీపంలోని ఆ సంస్థ కార్యాలయంలో జరగనున్నాయి. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయి. నెల్లూరు రెడ్‌క్రాస్‌కు జాతీయస్థాయిలో ఎంతో పేరుంది. కోట్లాది రూపాయల కార్పస్ ఫండ్ కలిగిన నెల్లూరు రెడ్‌క్రాస్‌కు అనుబంధంగా బ్లడ్ బ్యాంక్, క్యాన్సర్ ఆస్పత్రి, పల్లిపాడులోని పినాకినీ గాంధీ ఆశ్రమం, ప్రకృతి వైపరీత్యాల సంస్థ, జనరిక్ మందుల షాపు.. ఇలా 13 శాఖలు ఉన్నాయి. అంతటి పేరున్న ఈ సంస్థలో 15 పాలకమండలి సభ్యుల పదవుల కోసం 34 మంది పోటీ పడుతున్నారు. అయితే రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడైన కలెక్టర్ చక్రధర్‌బాబు సూచనలతో ఈ సంవత్సరం కొత్తగా మరో ముగ్గురిని కలిపి మొత్తం 18 మందిని ఎంసీ మెంబర్లుగా ఎన్నుకోవాలని ఎన్నికల అధికారి, జిల్లా సహకార శాఖాధికారి తిరుపాల్‌రెడ్డి షెడ్యూల్ ప్రకటించారు. ఈ విషయంపై కొంతమంది హైకోర్టుకు వెళ్లి గతానికి భిన్నంగా 18 మందిని సభ్యులుగా ఎన్నుకునే విధానంపై, అలాగే పాలకమండలి సభ్యుల ఏకపక్ష విధానాలపై పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు 15 మందినే ఎన్నుకోవాలని తీర్పిచ్చింది. అంతేకాకుండా ఎన్నికలు జరిపినప్పటికీ తుది తీర్పునకు లోబడి ఫలితాలు ఉండాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కోర్టు ఉత్తర్వులను అనుసరించి 15 మందిని ఎన్నుకోవాల్సి ఉంది. అంటే రెడ్‌క్రాస్‌లో జీవితకాల సభ్యులైన 7,704 మంది ఓటర్లు ఒక్కొక్కరు 15 మందికి ఓట్లేయాలి. అంతకు మించి ఎవరికైనా ఓటేస్తే వేసిన వారి ఓటు చెల్లుబాటు కాదు.

ఎన్నికల బరిలో 34 మంది

ప్రస్తుతం ఎన్నికల బరిలో ఉన్న 34 మందిలో 15 మంది సభ్యులు రెడ్‌క్రాస్ మాజీ చైర్మన్, ఎమ్మెల్సీగా ఎన్నికైన పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సేవా ప్యానెల్ పేరుతో పోటీ చేస్తున్నారు. మిగతా 19 మంది ప్యానెల్ కాకుండా స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పోటీ రసవత్తరంగా మారింది.



రెడ్‌క్రాస్ కార్యాలయం

ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశాం



రెడ్‌క్రాస్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఆదివారం ఎన్నికల నిర్వహణ, సోమవారం కౌంటింగ్ జరుగుతుంది. ఎన్నికలు కోర్టు తీర్పునకు లోబడి నిర్వహిస్తున్నాం. ఓటేసే రెడ్‌క్రాస్ జీవితకాల సభ్యులు రెడ్‌క్రాస్ జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా ఎన్నికల సంఘం సూచించిన ఏదేని ఒక ఫొటోతో కూడిన గుర్తింపు కార్డును తీసుకుని రావాలి.

– తిరుపాల్‌రెడ్డి, డీసీఓ, ఎన్నికల అధికారి

రేపటి నుంచి ఒంటిపూట బడులు



నెల్లూరు(టౌన్): ఎండల తీవ్రత దృష్ట్యా సోమవారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలు ఒంటిపూట నిర్వహించాలని డీఈఓ గంగాభవాని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహించాలని, విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టి ఆ తరువాత ఇళ్లకు పంపాలని తెలిపారు. పదో తరగతి పరీక్షలు జరుగుతున్న పాఠశాలల్లో పరీక్ష జరుగుతున్న రోజు విద్యార్థులకు సెలవు ఇవ్వాలని, రెండో శనివారం తరగతులు నిర్వహించాలని, ఈ ఆదేశాలను పాఠశాలల యాజమాన్యాలు పాటించాలని తెలిపారు.

మేఘం ముసిరి.. వర్షం కురిసి

- కందుకూరులో అకాల వర్షం

కందుకూరు: పట్టణంలో శనివారం సాయంత్రం ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై అకాల వర్షం కురిసింది. వర్షానికితోడు ఉరుములు, మెరుపులతోపాటు ఈదురు గాలులు బలంగా వీచాయి. దాదాపు గంటపాటు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం ముంచెత్తింది. వర్షం ధాటికి పట్టణంలోని ప్రధాన వీధుల్లో భారీగా వర్షపునీరు చేరింది. రోడ్లన్నీ జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బలమైన గాలుల ధాటికి పలు ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మూడు గంటలపాటు విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శ్రమించిన విద్యుత్ సిబ్బంది సాయంత్రం 7 గంటల ప్రాంతంలో కొన్ని ప్రాంతాలకు విద్యుత్‌ను పునరుద్ధరించగలిగారు. పగలంతా తీవ్ర ఎండ, సాయంత్రానికి అకస్మాత్తుగా వచ్చిన భారీ వర్షంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే వర్షంతో రైతులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. కల్లాల్లో మిరపకాయలు, కోతకు వచ్చిన వరిపైరు దెబ్బతిన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రస్తుతం మామిడి సీజన్ కావడంతో గాలుల ధాటికి పిందెలు రాలిపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



భారీ గాలులకు రోడ్డుకు అడ్డంగా ఒరిగిన స్తంభం

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కు అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ముత్తుకూరు: మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, పేద,మధ్య తరగతి మహిళలు స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ముత్తుకూరులోని మత్స్య కళాశాలలో పొదుపు మహిళలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత నమూనా చెక్కును శనివారం మంత్రి కాకాణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొదుపు మహిళలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. గతంలో చంద్రబాబు పొదుపు రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా కింద మూడు విడతలుగా నగదు విడుదల చేసి ఇచ్చిన హామీ నెరవేర్చుకున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి చొరవతో వాణిజ్య బ్యాంకులు సైతం పొదుపు సంఘాలకు ఇచ్చే రుణాలపై పెద్దఎత్తున వడ్డీ రేట్లు తగ్గించేశాయని తెలిపారు.

జిల్లాలో రూ.290.37 కోట్ల పంపిణీ

జిల్లాలోని పొదుపు మహిళల బ్యాంకు ఖాతాల్లో వైఎస్సార్ ఆసరా మూడో విడత కింద రూ.290.37 కోట్లను జమ చేస్తున్నామని మంత్రి కాకాణి వెల్లడించారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని 4,056 పొదుపు సంఘాలకు రూ.30.86 కోట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ముత్తుకూరు మండలంలోని 791 గ్రూపులకు చెందిన 7,916 మంది సభ్యుల బ్యాంకు ఖాతాల్లో రూ.5.78 కోట్లు జమ చేస్తున్నామన్నారు. మొత్తం మూడు విడతల్లో రూ.17.20 కోట్లు పంపిణీ చేశామని వివరించారు. దేశంలోని ఏ ముఖ్యమంత్రి ఈ స్థాయిలో అక్కాచెల్లెమ్మల బాగు కోసం ఆలోచించలేదన్నారు. అనంతరం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. డీఆర్డీఏ పీడీ సాంబశివరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, సర్పంచ్ బూదూరు లక్ష్మి, ఎంపీపాళెం సర్పంచ్ మునుకూరు జనార్దన్‌రెడ్డి, నాయకులు దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, నడవడి ముత్యంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళ దారుణ హత్య



నజీమా మృతదేహం

కోవూరు: ఇటుక బట్టీల వద్ద పనిచేస్తూ జీవనం సాగించే ఓ మహిళ దారుణ హత్యకు గురైన ఘటన కోవూరులో శనివారం వేకువన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. కోవూరు సాలుచింతలు ప్రాంతానికి చెందిన ఎస్కే నజీమా(58) ఇటుక బట్టీల వద్ద పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. రోజులాగే శనివారం వేకువన 3 గంటల ప్రాంతంలో నజీమాను కుమారుడు మస్తాన్ ఇటుక బట్టీల వద్ద వదిలి పెట్టాడు. అనంతరం కోవూరు బజారు సెంటర్‌కు వెళ్లి అరగంటలో తిరిగి వచ్చి చూడగా ఇటుకబట్టీ వద్ద తల్లి కనిపించలేదు. అక్కడ పనిచేసే మరో మహిళ నారాయణమ్మను అడుగగా, కొద్దిసేపటి క్రితం ఓ వ్యక్తి మోటార్‌సైకిల్‌పై వెళ్లిందని చెప్పింది. దీంతో తల్లి కోసం చుట్టుపక్కల వెతికినా ఆచూకీ తెలియలేదు. కాగా కోవూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతదేహం పడిఉండడాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి తలపై బలమైన గాయమై రక్తం కారుతూ ఉండడాన్ని గుర్తించారు. కోవూరు ఎస్సై దాసరి వెంకటేశ్వరరావు, సీఐ రామకృష్ణారెడ్డికి సమాచారం అందజేశారు. వారు మహిళ మృతదేహాన్ని వాట్సప్ గ్రూపుల్లో షేర్ చేశారు. మృతదేహాన్ని పోతిరెడ్డిపాళెం మహిళ పోలీసు మాధవి సాలుచింతల ప్రాంతానికి చెందిన నజీమాగా గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే నజీమా కుటుంబ సభ్యులకు సమాచారం అందజేయగా, కుమారుడు మస్తాన్ వచ్చి మృతదేహాన్ని పరిశీలించి తన తల్లిదిగా నిర్ధారించాడు. దీంతో మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం కోవూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా కుటుంబంలో ఎటువంటి సమస్యలు లేవని, తన తల్లి ఎవరితోనే బైక్‌పై వెళ్లిందని, వారే హత్యకు పాల్పడి ఉండవచ్చని మస్తాన్ పోలీసులకు వెల్లడించాడు. దీంతో హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు.

త్వరలోనే నిందితులను పట్టుకుంటాం

నజీమా మృతదేహాన్ని నెల్లూరు రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి పరిశీలించారు. నజీమ హత్యకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశామని చెప్పారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని, త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు రూరల్: కొత్తూరులోని కేంద్రీయ విద్యాలయంలో 2023–2024 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సరితారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2 నుంచి 9వ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్లను కేంద్రీయ విద్యాలయం నిబంధనలను అనుసరించి భర్తీ చేయనున్నట్లు చెప్పారు. 2వ తరగతిలో 11, 3లో 15, 4లో 7, 5లో 16, 6లో 11, 7లో 10, 8లో 2, 9లో 15 సీట్లు ఖాళీలు ఉన్నాయని వివరించారు. 3వ తేదీ నుంచి దరఖాస్తులు అందజేస్తామని చెప్పారు. ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోపు దరఖాస్తులను అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు కేంద్రీయ విద్యాలయం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

మిషన్ వాత్సల్యకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(వేదాయపాళెం): ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రాయోజిత పథకం మిషన్ వాత్సల్య కింద స్పాన్సర్‌షిప్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఐసీడీఎస్ పీడీ లావణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద రక్షణ, సంరక్షణ అవసరమైన 18 ఏళ్లలోపు పిల్లల ఆర్థిక, విద్య, వైద్య, అభివృద్ధి అవసరాల కోసం నెలకు రూ.4వేలు అందజేయనున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి వితంతువు లేదా విడాకులు తీసుకున్న మహిళ పిల్లలు లేదా కుటుంబం విడిచిపెట్టిన పిల్లలు, అనాథ పిల్లలుగా ఉండి ఇతర కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తున్న వారు, తల్లిదండ్రులు ప్రాణాంతకమైన వ్యాధికి గురై ఆర్థికంగా, శారీరకంగా అసమర్థులై పిల్లలను చూసుకోలేని వారు, ప్రకృతి వైపరీత్యానికి గురైన పిల్లలు, బాలకార్మికులు, దివ్యాంగ పిల్లలు, మిస్సింగ్, ఇంటినుంచి తప్పిపోయి వచ్చిన పిల్లలు అర్హులని వివరించారు. కుటుంబ సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.72వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.96వేలకు మించరాదని తెలిపారు. వివరాలకు కావలి, నెల్లూరు రెవెన్యూ డివిజన్ల పిల్లల సంరక్షణాధికారులను 91330 72909, 90007 89793 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

పాడి పశువులకు ఉచితంగా సెమెన్

నెల్లూరు(సెంట్రల్): జిల్లాలోని పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ కోసం జూలై 31వ తేదీ వరకు ఉచితంగా సెమెన్ వేయనున్నట్లు పశుసంవర్ధశాఖ జేడీ మహేశ్వరుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాడి రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు రైతుభరోసా కేంద్రాలు లేదా పశుసంవర్ధక శాఖ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ లైవ్:	రూ.118
లేయర్ లైవ్:	రూ.75
బ్రాయిలర్ చికెన్:	రూ.210
స్కిన్‌లెస్ చికెన్:	రూ.230
లేయర్ చికెన్:	రూ.128

నిమ్మ ధరలు
పొదలకూరు (కిలో)

పెద్దవి	: రూ. 70
సన్నవి	: రూ. 50
పండ్లు	: రూ. 25

రెవెన్యూ శాఖకు ప్రత్యేక గుర్తింపు

- కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు

నెల్లూరు(అర్బన్): అన్ని ప్రభుత్వ శాఖల్లో కల్లా రెవెన్యూ శాఖకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు పేర్కొన్నారు. నగరంలోని పాతజూబ్లీ ఆస్పత్రి ఆవరణంలో విశ్రాంత రెవెన్యూ ఉద్యోగుల వెల్ఫేర్‌అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని కలెక్టర్ చక్రధర్‌బాబు చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ తండ్రి రెవెన్యూశాఖలో తహసీల్దార్‌గా పని చేసి ఉద్యోగ విరమణ పొందారని గుర్తుచేసుకున్నారు. రెవెన్యూ ఉద్యోగులు నిత్యం ఒత్తిడిలో కష్టపడుతూ విధులు నిర్వర్తిస్తారన్నారు. రెవెన్యూ శాఖతో తమకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తాను కూడా రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి కలెక్టర్ స్థాయికి వచ్చానని తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న రెవెన్యూ ఉద్యోగులకు విశ్రాంత ఉద్యోగుల తమ అనుభవంతో సలహాలు ఇస్తుండాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులు మంచి ఆరోగ్యంతో జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులకు అండగా ఉంటామన్నారు. అనంతరం కలెక్టర్‌ను విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పెంచలరెడ్డి, గౌరవాధ్యక్షుడు ముత్యం నరసింహులు, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



విశ్రాంత రెవెన్యూఉద్యోగులతో కలెక్టర్ చక్రధర్‌బాబు

ఉలవపాడులో చోరీ

- 3 కేజీల వెండి, 13 గ్రాముల బంగారం అపహరణ

ఉలవపాడు: ఉలవపాడులోని ఓ ఇంట్లో చోరీ జరిగింది. వివరాలు..వినాయకుడి గుడి సమీపంలో నివాసం ఉండే ఆడేల చినసత్యనారాయణ తన కుటుంబంతో కలిసి వారం క్రితం ఉద్యోగరీత్యా ఒంగోలుకు వెళ్లాడు. అప్పట్నుంచి ఇంటికి తాళం వేసి ఉంది. బంధువైన వీరరాఘవులు రోజూ వచ్చి మొక్కలకు నీళ్లు పట్టి వెళ్లేవాడు. శనివారం వచ్చి చూడగా గేటు తాళం పగులగొట్టి ఉంది. చినసత్యనారాయణకు సమాచారం అందించగా వచ్చి పరిశీలించాడు. 3 కేజీల వెండి వస్తువులు, 13 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

DIRECT FINAL YEAR
■**Last Chance:** 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629 [T-4137]

HOME TUTION
■ NEET Physics నందు 180/180 మార్కులు గ్యారెంటీతో Senior లెక్చరర్లచే విద్యాబోధన Online/Offline సౌకర్యం కలదు. ✆ 9866324681. [T-190301]

REAL ESTATE

■నెల్లూరు ఉస్మాన్‌సాహెబ్‌పేట కోదండరాపురం మహాలక్ష్మీగుడి వీధిలో 20 అం॥ల ఖాళీ స్థలం అమ్మబడును. హరనాదపురంలో ఇండ్ల ప్లాట్లు కొన,అమ్మదలచిన 9949701555,9177708555. [NA-21862]

■నెల్లూరు ఇరుగాళమ్మగుడి, రవీంద్రనగర్, నేతాజి నగర్‌లలో SHOP SITES అమ్మబడును. పడారుపల్లి,బుజబుజనెల్లూరు,కాకుటూరు,ధనలక్ష్మీపురం ఏరియాలలో ప్లాట్స్ అమ్మాలన్నా, కొన్నాలన్నా సంప్ర: MNR LANDS, నెల్లూరు. 83098 85522. [NA-5106]

BUILDING CONSTRUCTION
■అంకణం లక్ష ముప్పై వేలకే క్వాలిటీ మెటీరియల్స్‌తో గృహ నిర్మాణము చేసి ఇవ్వగలము. ఇట్లు: Safe Hands Constructions, NLR. 70758 43557. [NA-5119]

■కార్తికేయ కన్‌స్ట్రక్షన్స్ & బిల్డర్స్: కన్‌స్ట్రక్షన్ నందు మెటీరియల్&లేబర్ వర్క్స్ కాంట్రాక్టు పద్ధతిలో చేయబడును. రీ కన్‌స్ట్రక్షన్ వర్క్ చేయబడును. సెల్: 70759 14940. [NA-5472]

FLAT FOR SALE
■**Newly Constructed 2BHK Flats for sale in Iskon city Nellore, Ready to move Owner 8142961601.** [WB-61114]

■పొదలకూరు రోడ్డులోని పద్మావతి సెంటర్ నందు నేతాజీనగర్ 1వ వీధిలో వెంకయ్య స్వామి E హోమ్స్‌లో G2 1 BHK ఫ్లాట్ అమ్మబడును. సెల్: 99895 98729. [N-1231253]

■నెల్లూరులోని పెద్దచెరుకూరు (అల్లీపురం, సిరి గార్డెన్) నందు అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ అమ్మబడును. లోన్ సౌకర్యం కలదు. సంప్ర: మర్రి శీనయ్య,97019 04999, 93913 06399. [NA-5441]

■ నెల్లూరు సిటీ అపోలో ఆసుపత్రికి దగ్గర, హరనాదపురం నందు 3BHK అల్ట్రా ప్రీమియం ఫ్లాట్స్ (మొత్తం 5ఫ్లోర్లు, ఒక్కొక్క ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ మాత్రమే) అమ్మకమునకు కలవు. పృథ్వీ డెవలపర్స్. 9959243863 [G-590]

■ వేదాయపాలెం రైల్వే స్టేషన్ తూర్పువైపు మార్బుల్ ఫ్లోర్, లిఫ్ట్ వసతితో 1వ అంతస్తులో 2BHK(1016 Sft) ఫ్లాట్ మరియు 3వ అంతస్తులో ఖాళీ స్థలం (1016 Sft) అమ్మకానికి కలవు. ✆ 94444 43590 [G-565]

FOR SALE
■నెల్లూరు జిల్లా, అల్లూరు సెంటర్‌లో మూడు సంవత్సరాలు రన్నింగ్ కౌంటర్ కలిగిన మెడికల్ షాపు అమ్మబడును. వివరాలకు సంప్ర: 79817 36277, 63000 62133. [N-785426]

HOUSE FOR SALE
■నెల్లూరు లక్ష్మీపురం శెట్టిగుంట రోడ్డులో నార్త్ ఫేసింగ్ కలిగిన 8అం॥స్థలంలో 24 అం॥ కట్టుబడి గల ఇల్లు, మైపాడు రోడ్డు 3వ, 4వ మైలులో 1, 2 బెడ్‌రూమ్స్‌ఇల్లులు అమ్మబడును. 99088 79397. [NA-21882]

■మైపాడు రోడ్డు 1వ మైలు నుండి 4వ మైలు వరకు 62లక్షలు నుండి 1.50లక్షలు వరకు సింగిల్ బెడ్‌రూమ్ / 2బెడ్‌రూమ్ న్యూహౌసెస్ అమ్మబడును. సంప్రదించండి: 9908879397. [NA-21800]

■నెల్లూరు, మైపాడు రోడ్ ద్వారకానగర్ మెయిన్ రోడ్డు 2వ ఇల్లు, 16.66 అం॥ స్థలంలో 14.5 అం॥ కట్టుబడి గల 2 బెడ్ రూమ్ తూర్పు ఫేస్ ఇల్లు అమ్మకం. 95737 56108, 92999 96633. [NA-2445]

■నెల్లూరు హరనాథపురం అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర 44 అం॥ కట్టుబడి కలిగి గృహ ప్రవేశానికి సిద్ధముగా ఉన్న 27 Duplex Houses అతి తక్కువ రేటుకే అమ్మబడును. సంప్ర : 70369 59040. [N-1231256]

■నెల్లూరు దర్గామిట్ట రాజరాజేశ్వరి గుడి ఎదురు వీధిలో 1st right street నందు 40 అంకణముల పడమర ఫేస్ పాత ఇల్లు (D.no. 25-2-802) స్థలం రేటుకే క్లియర్ టైటిల్‌తో అమ్మబడును. 94405 83423, 82971 28457. [NA-1513]

PLOT FOR SALE
■సత్యంజీ ప్లాట్ ఫర్ సేల్స్. కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ మరియు నరుకూరు. స్పాట్ రిజిస్ట్రేషన్. వివరాలకు సంప్రదించండి. 88856 83888. [NA-11258]

■NTR నగర్ దగ్గర వెంటనే ఇళ్లు కట్టుకొనుటకు 20 అం॥ ప్లాట్లు కలవు. మరియు దొడ్ల డైరీ దగ్గరలో 25, 27అం॥DTCP ప్లాట్లు 8,75,000 మాత్రమే. నో మీడియేషన్. 98493 90606. [NA-21899]

■నెల్లూరు రైల్వేస్టేషన్‌కు 8 కి.మీ దూరంలో నరుకూరు సెంటర్ అతి సమీపంలో పూర్తి డెవలప్‌మెంట్‌తో అంకణం 60 వేలకే ప్లాట్లు అమ్మబడును. సెల్: 62814 11178, 91214 52347. [NA-10505]

■మాగుంట లేఅవుట్ లెక్చరర్ కాలని ప్రక్కన 12అం॥ ఫ్లాట్ అమ్మబడును. 12అడుగుల రోడ్డు ఫేస్ కలదు. 1 అంకణం రేటు: 4.20 లక్షలు. సంప్రదించండి: 88863 58177. [N-1226127]

■నెల్లూరు ధనలక్ష్మీపురంలో కార్నర్ ప్లాట్లు అమ్మబడును. చైతన్య కాలేజి రోడ్డు. నో బ్రోకర్స్. వివరాలకు సంప్రదించండి. సెల్: 88976 92463. [N-1231318]

■జొన్నవాడ రోడ్డు బొల్లినేని హౌసింగ్ ప్రాజెక్టు సమీపంలోని ఫ్లాట్-9 లేఅవుట్‌లో ఫ్లాట్లు కలవు. అంకణం ధర: 90,000/-. సెల్: 93909 97882. [NA-10508]

■సూళ్లూరుపేట అపోలో దగ్గర NH-5 ఫేసింగ్ 150 అంకణాల కమర్షియల్ స్థలం కలదు. అంకణం ధర రూ.1,50,000/-. వివరాలకు సంప్రదించండి. సెల్: 93909 97882. [NA-10509]

■నెల్లూరు ఇస్కాన్ సిటీ ప్రక్కన ఉన్న కావేరి అవెన్యూలో 40 అంకణముల (తూర్పు ఫేస్)కు ప్లాట్ (స్థలం) అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 76878 77999. [NA-2443]

■నెల్లూరు టౌన్‌లో వెంకటాచలం హైవే దగ్గర నివాస గృహాల మధ్య రెడీ టు కన్‌స్ట్రక్షన్ ఇన్వెస్ట్‌మెంట్ పర్పస్ ఓపెన్ ప్లాట్స్ కలవు. తక్కువ ధరకే అమ్మబడును. 76619 63007, 91214 59131. [NA-21900]

■BVనగర్ సంఘమిత్ర స్కూల్ దగ్గర 26 అం॥ ప్లాటు మరియు నెల్లూరు పరమేశ్వరినగర్‌లో 36 అం॥ల ఖాళీ స్థలం మరియు బుచ్చి దగ్గర బాంబే రోడ్డు భువిస్తుతిది లేఅవుట్ నందు 36 అం॥ ప్లాటు అమ్మబడును. 99088 79397. [NA-21883]

LAND FOR SALE
■మాగాణి పొలము 2 పంటలు పండేవి 12 ఎకరాలు అమ్మబడును. కాశాయపాళెం గ్రామము, చేజర్ల మండలము, నెల్లూరు జిల్లా. సెల్: 94907 69805, 96401 42908. [N-1231316]

TO-LET
■టెక్కేమిట్ట, నలంద అపార్ట్‌మెంటు వెనుక వైపు శ్రీనివాస అపార్ట్‌మెంట్ నందు 1 ఫ్లోర్‌లో 2BHK ఫ్లాట్ అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 93471 00725, 99858 72495. [NA-21864]

■ రెంట్, **2BHK కార్నర్ హౌస్, 4వ స్ట్రీట్, క్రికెట్ కోచింగ్ దగ్గర, వనంతోపు. Ph: 9344455640** [WB-61231]

■**Mini Bypass - G.P.R.** కళ్యాణ మండపము ప్రక్కన కమర్షియల్ షోరూమ్ బాడుగకు ఇవ్వబడును. వివరములు సంప్రదించండి. సెల్: 90105 59955. [NA-5477]

■హరనాథపురం 5వ వీధి పీపుల్స్ పార్కు ఎదుట్నం మెడికల్ అకాడమీ దగ్గర 3 BHK ఫ్లాట్ (2nd ఫ్లోర్) తూర్పు ఫేసింగ్ అద్దెకు ఇవ్వబడును. సెల్: 63093 87128. [NA-21912]

■నెల్లూరు సప్తగిరి కాలనీలో నందు గ్రౌండ్ ఫ్లోర్ 3 BHK, 1st ఫ్లోర్‌లో 3 BHK గల ఇండిపెండెంట్ న్యూహౌస్ మొత్తంగా/విడివిడిగా కానీ ఫ్యామిలీ/ఆఫీసులకు అద్దెకు కలదు. సెల్: 94407 74241. [NA-21910]

■గోడౌన్లు, షాప్ పాయింట్లు, మన్నం ఫ్యాక్టరీ యూనిట్లకు అనుకూలమైన 2 గోడౌన్స్ (1800sft, 1300sft) నెల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో బాడుగకు కలవు. సంప్ర: 98668 06699. [NA-630]

■కావలి D.No.10-39-9, జనతాపేట నార్త్, 1వ లైను,1వక్రాసురోడ్, గ్రౌండ్‌ఫ్లోర్ అన్ని సౌకర్యములు గల ఇల్లు బాడుగకు ఇవ్వబడును. శాకాహారులకు ప్రాధాన్యత ఇవ్వబడును. 94405 40051. [NA-5457]

■బుజబుజనెల్లూరు దగ్గర ఆఫీసు, గోడౌన్ మరియు వాహనాల రూముతో కలిపి బాడుగకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి. సెల్ : 90105 59955. [NA-10490]

■నెల్లూరు కాపువీధిలో దేవిరెడ్డి వారి వీధిలో కొత్త ఇల్లు గ్రౌండ్ ఫ్లోర్ మార్బుల్స్ కూడిన సింగిల్ బెడ్ రూం అటాచ్డ్ బాత్‌రూం కలదు. వివరాలకు సంప్ర: 94404 02997. [NA-21888]

■ నెల్లూరు మెయిన్ రోడ్ చిల్డ్రన్స్ పార్క్ దగ్గర, శ్రీరామ అపార్ట్‌మెంట్‌లో 3B/R ఫ్లాట్ కార్ పార్కింగ్ అన్ని సదుపాయాలతో ఫ్యామిలీ, ఎంప్లాయిస్ బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 9704779973. [C-781491]

■డా॥ఎన్.శ్రీనివాసులు రెడ్డి, ఇందిరామనార్ అపార్ట్‌మెంట్, 3వ ఫ్లోర్, 3BHK ఫ్లాట్ (2400 Sqft) టెక్కె మిట్ట, ఇండెన్ గ్యాస్ లేన్, OPP: కస్తూరి దేవి విద్యాలయం, నెల్లూరు. డాక్టర్స్ మరియు ఎంప్లాయిస్‌కు మాత్రమే అద్దెకు ఇవ్వబడును. సెల్: 90304 21848, 93910 24035 [L-795071]

SERVICES

■బ్యూటీ బ్యూటీపార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5112]

■Vision Screens, Decors & Services. కబోర్డ్స్, మెయిన్ డోర్స్, కాట్స్ మరియు అన్ని రకముల ఉడ్ వర్క్స్ చేయబడును. వివరాలకు సంప్ర: 91609 42843. [NA-21877]

BUSINESS OFFER
■అద్భుతమైన ఆదాయ అవకాశం. అనుభవం మరియు ఉన్నత విద్య అవసరం లేదు. మీ సమయాన్ని కేటాయిస్తూ నిజాయితీగా కష్టపడి పనిచేసేవారు కావలెను. ✆ 9032707715. [T-190260]

GOLD FINANCE
■బ్యాంకులలో వివిధ తాకట్టు సంస్థలలో ఉన్నటువంటి బంగారు వేలం సమయానికి విడిపించి మార్కెట్ ధర ప్రకారం స్పాట్ క్యాష్ ఇవ్వబడును. సంప్రదించండి: 62813 46878, 98851 82772. [N-1226141]

FOR SALES
■నెల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో రన్నింగ్ కండిషన్‌లో వున్న 2PVC పైప్స్ మాన్యుఫ్యాక్చరింగ్ మిషన్స్ అమ్మకమునకు కలవు. వివరములకు సంప్రదించండి : 93989 94949, 98668 06699. [NA-631]

MARRIAGE SERVICES
■శ్రీరస్తు మ్యారేజ్ బ్యూరో : గత 20 సం. అనుభవంతో అన్ని కులములు, మతముల వారికి త్వరగా మంచి సంబంధము చూపబడును. 1st & 2nd మ్యారేజ్ సంబంధములు చూడబడును. ఫీజు, ఇతర వివరములకు సంప్ర: 63057 09040. [NA-1519]

OLD AGE HOME
■శ్రీ సాయి వృద్ధాశ్రమం, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు పక్షవాతం, మానసిక వికలాంగులకు ఎటువంటి వారికైనా డాక్టర్లచే పూర్తి సేవలు చేయబడును. 77803 60479, 86862 04499. [NA-21887]

■వృద్ధులకు,నర్సింగ్ సౌకర్యంకలదు. RtdNurses వృద్ధులకు, పేషంట్లకు నర్సింగ్ సౌకర్యం కలదు. గీతామయి రిట్రీట్ పెన్షనర్స్ హోమ్, బాలాజీ నగర్, నెల్లూరు. 94400 96138, 80195 05040. [N-1226237]

RHEUMATOLOGY
■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజీ సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-1104]

TOURS & TRAVELS
■ చార్ ధామ్ యాత్ర 12-6-23, 3tier ఏసీ రైలు, 16రో॥ టికెట్ ఒక్కింటికి 32వేలు, అమర్‌నాథ్ యాత్ర 28-6-23, 16రో॥ టికెట్ ఒక్కింటికి 30వేలు. ST ట్రావెల్స్. 9885853240 [G-6636]

WANTED
■**Wanted Telecallers (F), Executives & Manager (M),** Salary : 10k - 15k. Cont : 96669 87978, 97012 01403. [N-11398]

■**Wanted Medical Sales** Representatives at Nellore. Attractive Salary. Contact : 88070 77977. [NA-5121]

■**Wanted Graduates (B.Com, B.Sc, B.Tech) for office work in a factory near manubolu (Ladies only). Cell: 95027 38983.** [N-1227223]

■**Wanted Experience Civil site Supervisors for Apartment Construction Project in Nellore. Contact: 98489 96599.** [NA-21908]

■**Wanted Staff to Teach Electrical** Subject in our ITI College in Nellore town and Naidupeta. Qlf: B.Tech or Polytechnic. Cont: 91601 00001. [N-1231254]

■**Wanted Requirement:** Software Courses Trainers (C,C++,Java & Python) at software Training & Development Company, NLR. Qlf: B.Tech, Post Graduate. 79898 95387. [N-11399]

■**Wanted Urgently Exp lady Telecaller** in SVS Supranavi edu services at Nellore. Qlf: Any Degree. Slry + Incentives. Contact: Call or whatsapp: 80193 39333, 80193 33933. [NA-10499]

■ **Wanted Marketing Executives For** Realestate Ltd Company Work In Hyderabad only 5 hours with accommodation. 12000/- Salary. Contact: 7675869451 [HA-92803]

■**Wanted 1) PRIMARY ENGLISH** TEACHER - Female (Salary:10K-14K) 2) KINDER GARTEN TEACHER - Female (Salary:8K-10K) for a School in Balaji Nagar. Contact: 76600 00902,99599 14561 [NA-006]

■ **Wanted Teachers** (CBSE), NEET & JEE Faculty, Sal: 12-15 Lakhs, Exp. Candidates, Send C.V. info@dheeranchinnamalaischool.ac.in, Dheeran Chinnamalai School & Academy, Krishnagiri (Dist),Tamilnadu, 9442882228. [T-1201063]

■**Job Vacancies at Maruti Suzuki NEXA** Cars 1) Showroom Manager (5 years and above Exp.)2) Relationship Manager (Sales) for Nellore location (1yr Exp.) Salary : 10000/- and above based on exp + Incentives. Bhargavi NEXA, VedayaPalem, Nellore. Cont: 7658924447, 7658900888 [NA-004]

■**Wanted Sales Manager for Nellore for** SPR Constructions Pvt Ltd, Chennai. Sales, Realestate&Marketing Experience - English language knowledge is a must. Salary + Incentives+Travel Allowance. Contact: Mr. Allan J Francis. 99620 95451, 99636 52677. [NA-21903]

■**Wanted Lady Computer Operater.** Qualifications: BCA/MCA/ B.Tech (IT/CS) & also wanted Lady Accountant. Qualification: Any Degree with know ledge in computers. Contact: Dr. S.Andal Bhaskar Lakshmi Fertility Clinic, Near S2 Cinema Theatres. Pogathota, Nellore. Ph: 99088 54316, 0861-2328914. [NA-2446]

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000–20,000 వరకు జీతం మరిన్ని వివరాలకై. 9063132743 [G-795288]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్ ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795290]

■లోటస్ హాస్పిటల్‌లో పని చేయుటకు అనుభవం గల నర్సింగ్ స్టాఫ్, GNM, B.Sc నర్సింగ్, OT అసిస్టెంట్ థియేటర్ స్టాఫ్, Pharmacy with PCI సర్టిఫికేట్, రిసెప్షనిస్ట్ కావలెను. 91212 82909. [N-1231315]

■బైక్ షోరూం నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్, అసిస్టెంట్స్ కావలెను. సంప్ర: తేజ, వి.ఐ.సి, సాయిబాబా మందిరం పక్కన, బి.వి. నగర్, మినీ బైపాస్, నెల్లూరు-4. 83096 59198. [N-785425]

■వంట,ఇంటిపనులు మరియు యజమానురాలిని చూసుకొనుటకుమీడియేటర్స్ కావలెను. యజమానురాలి ఇంట్లోనేఉండవలెను.జీతం: 8వేలు. (భోజనము + వసతి కలదు). 91006 05551 [N-785424]

■నెల్లూరు టౌన్‌లో ఇన్నోవా కారు నడుపుటకు అనుభవము ఉన్న డ్రైవరు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 70753 32799, 76720 00200. [N-1216484]

■**Nellore లో Internet Cable work** హెల్పర్స్ & **Technicians** కావలెను. **(Field Work). Salary : 12000 - 16000. Cell : 99633 86499.** [NA-5478]

■డయాబెటిక్ & హెచ్చు మెల్నస్ తయారు చేయుటకు టెక్నీషియన్ కావలెను. ఆన్‌లైన్ సర్వీసెస్, అన్ని రకముల ఇన్సూరెన్స్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 99856 43543. [NA-5123]

■హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్లు కావలెను. 7 సం॥ అనుభవం కల వారు, మరియు 3 సం॥ అనుభవం గల లైట్ వెహికల్ డ్రైవర్లు కావలెను. శ్రీ దుర్గా ఫుడ్స్, నెల్లూరు. సెల్: 95050 79107. [NA-5120]

■MM Associate's ఆఫీస్ నందు పని చేయుటకు ఇంటర్ / డిగ్రీ విద్యార్హత గల లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. NV గార్డెన్స్, Opp. విద్యా వికాస్ స్కూల్, నెల్లూరు. సెల్: 94933 55114. [NA-11400]

■హిమక్రీమ్ ఐస్‌క్రీమ్ షాపు నందు అన్ని పనులు చేయుటకు స్త్రీ / పురుషులు కావలెను. అర్హత : 10 పాస్ / ఫెయిల్. జీతం : 9000 + భోజనం + ఆటో చార్జి ఫ్రీ. 78010 34111. [NA-21901]

■పా/ఫు టైమ్ జాబ్స్ 9 to 1PM, 2 to 9PM, 6 to 10PM కలెక్షన్, కం.డేటా ఆపరేటర్, రిసెప్షన్, అకౌంటెంట్, సూపర్‌వైజర్స్, నైట్ షిఫ్ట్స్ కూడా కలవు. జీ: 15 - 20 వేలు. 85007 13599 . [NA-21906]

■KTM బైక్ షోరూం నందు పని చేయుటకు లేడీస్ &జెంట్స్ కంప్యూటర్ ఆపరేటర్ కం సర్వీస్ అడ్వైజర్స్ కావలెను. బయోడేటాతో సంప్ర: వేదాయపాళెం, నెల్లూరు. సెల్: 70135 69269. [NA-1528]

■అనుభవమున్న లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కం అకౌంటెంట్ కావలెను. (10AM - 8PM, 15 వేలు జీతం) Qlf: Degree - PG, Age: 21-35, Mega mart, B.V.Nagar. Cell: 72075 96519. [NA-5471]

■కార్ డ్రైవింగ్‌లో అనుభవమున్న వారు డ్రైవర్ కం డెలివరీ బాయ్‌గా కావలెను. (8గం - 12K, 10గం - 15K, 12గం - 18K) B.V.నగర్, పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. 72076 85169. [NA-5470]

■నెల్లూరు జిల్లాలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. వివరాలకు సంప్రదించండి: సెల్: 94948 33654, 77026 42657. [NA-5469]

■ప్రముఖ యూనివర్సిటీ ఆఫీసు నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Sal: 10k to 13k + ఇన్సెంటివ్స్. సెల్: 94946 98953, 94947 19160. [NA-11397]

■బుచ్చిరెడ్డిపాళెంలోని సప్తగిరి తల్లి పిల్లలు హాస్పిటల్‌లో పని చేయుటకు నర్సులు, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, OT టెక్నీషియన్లు కావలెను. సంప్ర: 98858 28811. [NA-5464]

■అకౌంటెంట్: కోవూరులోని గుడ్‌లక్ ఫీడ్స్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు ఇన్‌కంట్యాక్స్ అకౌంట్స్‌లో అనుభవం గల, కంప్యూటర్ నాలెడ్జ్ గల అకౌంటెంట్ కావలెను. సంప్ర: 70133 32153. [NA-10502]

■శ్రీ మ్యారేజ్ కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అడ్రస్సు: కొండాయపాళెం గేట్ ఎదురు వీధి, నెల్లూరు. వివరాలకు సంప్ర: 88855 67277, 89850 48177. [NA-5454]

■ఫిజియో డా॥ రమణి BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా, డ్రైవర్ కావలెను. మధురా స్వీట్స్ ఎదురు వీధి, బృందావనం 2వ వీధి, నెల్లూరు. 92464 65433 [NA-21872]

■నెల్లూరు, హరనాథపురం మెయిన్ రోడ్డులో AMR పెట్రోల్ బంకు నందు డే & నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు యువతి/యువకులు కావలెను. సంప్ర : 89852 64143, 94947 97343. [NA-5462]

■అకౌంట్ సెక్షన్‌కు అనుభవం ఉన్న **(MS Office, Excel)** తెలిసిన లేడీస్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 94454 54786. 93986 44232. [NA-21879]

■ నెల్లూరు ఫిష్ కర్రీ తయారు చేయగల వంట మనిషి బెంగుళూర్‌లో గల రెస్టారెంట్‌కి కావలెను. రూమ్ మరియు భోజనం సదుపాయం కలదు. సంప్ర॥ 77603 27964. [V- 6490]

■ ప్రముఖ సెక్యూరిటీ కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డులు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ఫ్రీ రూం, సౌకర్యం ✆ 96768 01983, 99594 54050 [B-786547]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని 83500/– సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190662]

■సరస్వతి ఎంటర్‌ప్రైజెస్ ఇంట్లో వుండి డేటా ఎంట్రీ మరియు ఓల్డ్ రికార్డ్స్ చూసుకొని న్యూ రికార్డ్స్ రాయుటకు యువతి/ యువకులు కావలెను. సంప్ర: 8885327824. [C-781495]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp Dr, Q: 5th- డిగ్రీ. 10-30 వేల జీతం, భో+రూ ఫ్రీ, Hyd, Ph: 7995365999 [HA-1151]

■SS ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ఆఫీసు నందు నెల్లూరులో పని చేయుటకు లేడీ టెలి కాలర్స్ కావలెను. Qlf: డిగ్రీ /బి.టెక్. Sal: 10k to 15k + Incentives. Cont: 90300 50505, 90100 96000. [N-785427]

■మ్యాన్ పవర్ & సెక్యూరిటీ ఫీల్డ్‌లలో అనుభవం ఉన్న ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. (ప్రాఫిట్‌లో షేర్ ఇవ్వబడును). Mega Group Man Power & Security (AP & TS). Contact : 70326 10569, 70931 25169. [NA 5476]

■ కొత్తగా తెరవబడిన ABS కంపెనీకి యువతీ యువకులు కావలెను. Q: 8th to డిగ్రీ, ఫుల్ టైమ్ & పార్ట్‌టైమ్ జాబ్స్. వయస్సు: 18–30 సం॥, జీతం: 14 నుండి 30 వేలు. రూము, ఫుడ్ ఫ్రీ. సెల్: 9550861749, 9398150197. [A-734358]

■ ఎలక్ట్రీషియన్స్ వెంటనే కావలెను. (1) 11KV / 433V సబ్‌స్టేషన్ నిర్వహణ (2) DOL మరియు STAR-DELTA స్టార్టర్‌ల మరమ్మత్తు/ట్రబుల్ షూటింగ్, (3) షిఫ్ట్ నిర్వహణ పని ఏదైనా ప్రాసెసింగ్ పరిశ్రమ నుండి 4-6 సంవత్సరాల కనీస అనుభవం అవసరం, 0-1 సంవత్సరాల అనుభవం కూడా జూనియర్ ఎలక్ట్రీషియన్ గా పరిగణించబడుతుంది. @ మిడ్వెస్ట్ గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్, చీమకుర్తి, సంప్ర: ఫోన్: 7396669445, 8374537373 [HA-1170]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.